ఆరు నెలలకే పగుళ్లు..

మర్పల్లి, ఏప్రిల్ 29 : మండలంలోని పలు గ్రామాల్లో వేసిన సీసీ రోడ్లు మూన్నాళ్ల ముచ్చటగా మారాయి.. ఆరు నెలల క్రితం షాపూర్, కుడుగుంట, దామస్తాపూర్, బూచన్‌పల్లి గ్రామాల్లో ఎంఆర్‌ఆర్ నిధులతో బీటీ రోడ్లు, గ్రామాల్లో సీసీ రోడ్లు మంజూరు అయ్యింది.. అయితే ఆయా గ్రామాల్లో ముందుగా సీసీ రోడ్లు వేశారు. నాణ్యాత ప్రమాణాలు పాటించక పోవడంతో షాపూర్ తండాలో వేసిన రోడ్డు ఆరు నెలలకే బీటలు వారి పగుళ్లు వచ్చాయి.ఏడాది కూడా పూర్తి కాలేదు, రోడ్డు పగిలిపోతుంది.. వాహనాలు వెళ్తుండటంతో పూర్తిగా ధ్వంసమవుతుం డడంతో స్థానికులు అధికారుల తీరుపై అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. వేసిన ఆరు నెలలకే రోడ్డు పగిలి పోతుంటే క్వాలిటీ కంట్రోల్ అధికారులు ఏమి చేస్తున్నారని మండిపడుతున్నారు..

తప్పుల సవరణ కోసమే 'భూ భారతి'

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

దోమ, ఏప్రిల్ 29: భూ రికార్డులలో తప్పుల సవరణ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకు వచ్చిందని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు. దోమ మండల కేంద్రంలోని రైతు వేదికలో తహసీల్దార్ పురుషోత్తం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భూ భారతి చట్టంపై రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. పెండింగ్ సాధ బై నామాలు భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి రెండంచెల విధానాన్ని అమలు చేస్తామన్నారు. జూన్ 2 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నూతన చట్టం అమలులోకి వస్తుందన్నారు. ఈ చట్టంతో మండల స్థాయిలో తహసీల్దార్‌లకు, జిల్లా స్థాయిలోఆర్డీవో, కలెక్టర్‌లకు ప్రత్యేక అధికారాలు కల్పిస్తూ సవరణలు తీసుకురావడంతో సమస్యలు సత్వరమే పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు.కార్య క్రమంలో తహసీల్దార్ పురుషోత్తం, ఎంపీడీవో గ్యామనాయక్, ఏవో ప్రభాకర్‌రావు,ఎంఈవో వెంకట్, ఏపీఎం సురేశ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలి విజయ్‌కుమార్‌రెడ్డి,సీనియర్ నాయకుడు రాఘవేందర్‌రెడ్డి, యువ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి,శివకుమార్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ యాదయ్యగౌడ్,పిఏసీఎస్ డైరెక్టర్ జాకటి వెంకటయ్య,వివిధ శాఖల అధికారులు నాయకులు, రైతులు ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఉపయోగపడే పోర్టల్ తీసుకువచ్చాం

సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, పక్కన జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

పరిగి, ఏప్రిల్ 29 : ప్రజలకు ఉపయోగపడే విధంగా పోర్టల్ తీసుకువచ్చామని పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం పరిగిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో భూ భారతి చట్టంపై జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ రైతులందరికీ ఉపయోగపడే విధంగా ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకువచ్చిందన్నారు. భూ సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు ఊరూరా సదస్సుల నిర్వహణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, నిషేధిత భూములు, ఆర్‌ఓఆర్ మార్పులు, చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామాలలో తాగునీటి సమస్య ఏర్పడకుండా మిషన్ భగీరథ నీటిని ప్రజలకు అందించే విధంగా అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ మాట్లాడుతూ తాను పదవీ బాధ్యతలు స్వీకరించిన రోజు జిల్లాలో 15వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. కొత్త చట్టం వచ్చిన తర్వాత పరిష్కారం చేసే అధికారం అదనపు కలెక్టర్, ఆర్‌డీవో, తహసీల్దార్‌లకు వెళ్లాయని, దరఖాస్తుల పరిష్కారంతో నేడు 5వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. రాబోయే రెండుమూడు నెలల్లో భూ సమస్యలన్నిం టినీ సాధ్యమైనంత మేరకు రెవెన్యూ యంత్రాంగం సమిష్టిగా పనిచేయడం ద్వారా పరిష్కరించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, ఆర్‌డీవో వాసు చంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాంరెడ్డి, తహసీల్దార్ ఆనంద్‌రావు, డిప్యూటీ తహసీల్దార్‌లు నవీన్‌కుమార్, అనిల్‌బాబు, ఆలయ కమిటీ చైర్మన్ సిద్ధాంతి పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ



కులకచర్ల, ఏప్రిల్ 29 : మండల కేంద్రంలోని పీఏసీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 పై గ్రామస్తులకు అవగాహన కల్పించినట్లు పీఏసీఎస్ అధికారులు తెలిపారు. కులకచర్ల పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పీఏసీఎస్ సహకార చట్టం కింద రైతులకు అందించే సేవలపై వివరించారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, కులకచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్ ఆంజనేయులు, బ్లాక్ బీ అధ్యక్షుడు కర్రె భరత్‌కుమార్, పీఏసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా జగ్జీవన్‌రాం విగ్రహావిష్కరణ

పూడూరు, ఏప్రిల్ 29: ప్రతి ఒక్కరూ జగ్జీవన్‌రాం,అంబేద్కర్‌లను ఆదర్శంగా తీసుకోవాలని పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పూడూరు మండల కేంద్రంలో ఎమ్మెల్యే, మాజీ సోసైటీ చైర్మన్ రఘునాథ్‌రెడ్డి, అడ్వొకేట్ కడ్మూర్ ఆనందంలతో కలిసి జగ్జీవన్ రాం విగ్రహావిష్కరణ చేసి పూల మాలాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మన్నె గూడ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన డీసీఎంఎస్ బ్యాంక్‌ను జిల్లా చైర్మన్ కె. సత్యయ్య, స్థానిక సొసైటీ చైర్మన్ సతీష్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, డీసీఎంఎస్ జిల్లా చైర్మన్ కె.సత్యయ్య మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతీ జగ్జీవన్‌రాం అని పేర్కొన్నారు. దేశంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం అంబేద్కర్, బాబుజగ్జీవన్‌రాం,జ్యోతీరావు పూలేలు ఎంతో కృషిచేశారని తెలిపారు. స్థానిక రైతులకు బ్యాంక్ సౌకర్యం కల్పించేందుకే మండలంలో ప్రారంభించినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 34 బ్రాంచ్‌లు ప్రారంభించినట్లు వివరించారు. కార్యక్రమంలో నాయకులు సురేందర్, శ్యామ్ సుందర్‌రెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి,రాములు, రమేశ్, సీఈవో భాస్కర సుబ్రమణ్యం డైరెక్టర్లు , తహసీల్దార్ భరత్, అజీంపటేల్, శ్రీనివాస్, చెన్నయ్య, ప్రజా సంఘాల నాయకులు ఉన్నారు.

అప్పట్లో బ్రిడ్జి కం బ్యారేజీ..

ప్రస్తుతం బ్రిడ్జితోనే సరి

• బ్యారేజీ నిర్మాణంతో నీటి నిల్వ, భూ గర్భ జలాల పెరుగుదల.. • బిడ్జి కం బ్యారేజీ చేపట్టాలని కోరుతున్న గ్రామస్తులు

సంగాయిపల్లి-లక్ష్మీపల్లి గ్రామాల మధ్య కొత్తగా నిర్మిస్తున్న బ్రిడ్జి

కొడంగల్, ఏప్రిల్ 29: అనువుగా ఉండే ప్రదేశాల్లో చెక్‌డ్యాంల నిర్మాణం చేపడితే నీటి నిల్వతో ఆ ప్రాంతంలో భూగర్భ జలాలు పెరగడంతో పాటు పంటలకు ఉపయోగంగా ఉండే అవకాశం ఉంటుంది. మండలంలోని సంగాయిపల్లి, లక్ష్మీపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో రెండు గ్రామాలను కలిపే రోడ్డు మధ్యన వాగు పారుతుంది. వర్షాకాలంలో ఆ రోడ్డు మార్గంలో వెళ్లేందుకు అవకాశం ఉండదు. సంగాయిపల్లి నుంచి లక్ష్మీపల్లి వెళ్లేందుకు ప్రస్తుతం అంగడిరైచూర్ మీదుగా గ్రామాల ప్రజలు వెళుతుంటారు. బీటీ రోడ్డు నిర్మాణం చేట్టాలనేది ఆ రెండు గ్రామ ప్రజలు చిరకాల కోరిక. ఏండ్ల కాలంగా రోడ్డు ఏర్పడక పోవడంతో అంగడిరైచూర్ మీదుగా రెండు గ్రామాలకు రాకపోకలు కొనసాగుతున్నాయి. ఇటువంటి ఇబ్బందులను తొలగించే క్రమంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి నీటి నిల్వలతో కూడిన బ్రిడ్జి కం బ్యారేజీ నిర్మించాలని ప్రతిపాదనలు సిద్ధం చేయడంతో పాటు మంజూరుకు కృషి చేసినట్లు రెండు గ్రామాల ప్రజలు తెలిపారు. ఆ ప్రతిపాదన మంజూరైతే రెండు గ్రామాల మధ్య రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు లేకపోవడంతో పాటు నీటి నిల్వతో భూగర్భ జలాలు నిండుకొని రైతులకు నీటి కష్టాలు చాలా వరకు తీరేవని తెలిపారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వహయాంలో రెండు గ్రామాల మధ్య బీటీ రోడ్డు పనులు ప్రారంభం అయ్యాయి. కానీ కేవలం ప్రయాణాలకు వీలుండే మాదిరిగా బ్రిడ్జి మాత్రమే నిర్మిస్తున్నట్లు తెలిపారు. రెండు గ్రామాల మధ్య ప్రవహిస్తున్న వాగు కర్ణాటక నుంచి తాండూరు నియోజకవర్గంలోని జుంటిపల్లి ప్రాజెక్ట్‌కు ఈ వాగు పారుతుంది. వర్షాకాలంలో ప్రవాహం ఉధృతంగా ఉంటుంది. వాగు మీదుగా రెండు గ్రామాలకు కిలోమీటర్ల దూరంలో చేరుకోవచ్చని కానీ ప్రస్తుతం రోడ్డు అందుబాటులో లేని కారణంగా 6 కిలోమీటర్ల దూరం నుంచి రెండు గ్రామాల ప్రజల రాకపోకలు కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. వర్షాలం తప్ప ఇతరాత్ర కాలాల్లో ఈ రోడ్డు మీదుగా రెండు గ్రామాల ప్రజలు రాకపోకలు కొనసాగిస్తుంటారు. రోడ్డు మధ్యన పారే వాగుపై చెక్ డ్యాం నిర్మాణం చేపడితే చాలా వరకు నీటి నిల్వలు పెరిగి పంట సాగుకు చాలా అనుకూలంగా ఉంటుందని రైతులు పేర్కొంటున్నారు. కానీ ప్రస్తుతం ప్రభుత్వం చెక్ డ్యాం నిర్మాణంతో బ్రిడ్జి నిర్మాణం కాకుండా కేవలం బ్రిడ్జి నిర్మాణంతోనే సరిపెడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు.

రూ. 4.45కోట్లు కేటాయింపు..

సంగాయిపల్లి-లక్ష్మీపల్లి గ్రామాల మధ్య బ్రిడ్జితో కూడిన కిలో మీటర్ మేరకు రోడ్డు నిర్మాణానికి గాను ప్రభుత్వం రూ.4.45కోట్లు మంజూరు చేసింది. ప్రస్తుతం బీటీ రోడ్డు పనులతో పాటు బ్రిడ్జి నిర్మాణం పనులు కొనసాగుతున్నాయి. బీటీ రోడ్డు పనులు దాదాపు 80శాతం మేరకు పూర్తైయ్యాయి. ఏండ్ల కాలంగా కలగా నిలిచిన రెండు గ్రామాల ప్రజలకు బీటీ రోడ్డు పనులు ప్రారంభం కావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నప్పటికీ బ్రిడ్జితో పాటు చెక్‌డ్యాం నిర్మాణం చేపడితే అటు ప్రయాణాలకు, ఇటు నీటి నిల్వలకు ఇబ్బందులు తీరేవని గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. కానీ ప్రస్తుతం రోడ్డు మధ్యన బ్రిడ్జిని మాత్రమే నిర్మించడంతో రెండు గ్రామాల ప్రజలు, రైతులు నిరాశను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి బ్రిడ్జితో పాటు చెక్ డ్యాం నిర్మాణం చేపడితే ఉపయోగమంటున్నారు.

ప్రమాదకరంగా రెండు బావులు..

ప్రస్తుతం కొత్తగా నిర్మాణం చేపడుతున్న రోడ్డుపై ప్రమాదకరంగా రెండు బావులు ఉన్నాయి. బావులు పూర్తిగా మలుపుల వద్ద ఉండటం వల్ల ఎప్పుడు ఎటువంటి ప్రమాదాన్ని ఎదుర్కోవల్సి వస్తుందోనని గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో రోడ్డు లేని కారణంగా ఆ రోడ్డుపై ప్రయాణాలు తక్కువగా ఉండేవని ప్రస్తుతం రోడ్డు నిర్మాణం జరగుతుండటంలో ఈ రోడ్డుపై అధికంగా ప్రయాణాలు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. బావులు మలుపుల వద్ద ఉండటంతో పాటు చెట్లను కమ్ముకొని ఉండటం వల్ల బావి దగ్గరకు వచ్చే వరకు కనిపించే ఆస్కారం ఉందంటున్నారు. ప్రస్తుతం రోడ్డు నిర్మాణం పనులు చేపడుతున్న క్రమంలో బావుల వద్ద రక్షణ వలయాలను ఏర్పాటు చేసి ప్రయాణికులు ఇబ్బందులను తొలగించాలని కోరుతున్నారు.

సంగాయిపల్లి-లక్ష్మీపల్లి గ్రామాల మధ్య కొత్తగా నిర్మిస్తున్న రోడ్డు..

రాయితీపై సూక్ష్మసేద్యం పరికరాలు అందజేత

బొంరాస్‌పేట్,ఏప్రిల్ 29 : దుద్యాల మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో దుద్యాల మండలంలోని వివిధ గ్రామాలకు చెదిన రైతులకు రాయితీపై సుక్ష్మసేద్య పరికరాలను ఎంపీడీవో మహేశ్‌కుమార్, హార్టికల్చర్ అధికారి సురేంద్రనాథ్ పంపిణీ చేశారు. రాయితీపై 39మంది రైతులకు జైన్ కంపెనీ స్పింక్లర్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సత్యనారాయణ, శేఖర్, మెరుగు వెంకటయ్య, ఎఎంసీ వైస్‌చైర్మన్ వేణుగోపాల్ పాల్గొన్నారు.

చైల్డ్‌కేర్ ఇన్‌స్టిట్యూట్స్...

వికారాబాద్, ఏప్రిల్ 29 : జిల్లాలో ఎవరైనా ఏడు సంవత్సరాల నుంచి 18 సంవత్సరాల అనాథ పిల్లలు, ఇప్పటి వరకు హాస్టల్లో చదివి ఇపుడు వేసవి సెలవుల్లో వారి బంధువుల దగ్గర వుండటానికి ఇబ్బంది పడినచో వారు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి కాల్ చేస్తే వారికి బాల సదన్ లో , ఇతర చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూట్స్ లో వుంచి తగిన భోజన, వసతి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మంగళవారం తెలిపారు. మరిన్ని వివరాల కోసం వెంకటేశం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్, శ్రీకాంత్ డీసీపీవో, కాంత రావు , కోఆర్డినేటర్, జయసుధ, జిల్లా సంక్షేమ అధికారులను సంప్రదించాలని సూచించారు.

వికారాబాద్‌లో ఐదు ఇండ్లల్లో చోరీ..భయాందోళనలో స్థానికులు

వికారాబాద్, ఏప్రిల్ 29: వికారాబాద్ పట్టణంలో రోజురోజుకు దొంగతనాలు పెరిగిపోతున్నాయి. సోమవారం రాత్రి వికారాబాద్ పట్టణంలోని ఎన్నెపల్లిలో ఆంజయ్య ఇంటితో పాటు మరో నాలుగు ఇండ్లల్లో దొంగలుపడ్డారని స్థానికులు తెలిపారు. పట్టణంలోని శివరాంనగర్ కాలనీలో శ్రీకాంత్‌కు చెందిన ఇంట్లో దొంగలు పడ్డారు. బాధితులు పోలీసులకు సమాచారం అందించడంతో వివరాలు సేకరించారు. రెండు ఇండ్లల్లో సుమారు 3 తులాల బంగారం, రూ.40వేల వరకు నగదును దొంగలు ఎత్తికెళ్లినట్లు కాలనీ వాసులు పేర్కొన్నారు. మరో మూడు ఇండ్లల్లో దొంగతనాలు జరిగాయన్నారు. వికారాబాద్ పట్టణంలో దొంగలు పడ్డారని పోలీసుల గస్తీ పెంచాలని కాలనీ వాసులు పేర్కొంటున్నారు. దొంగ తనాలకు పాల్పడుతున్న దొంగ కదలికలు సీసీటీవీలో రికార్డు అయ్యాయి.

రానున్నది మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ రాజూగౌడ్

తాండూరు, ఏప్రిల్ 29: బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ ఊహించిన దానికంటే గ్రాండ్ సక్సెస్ అయిందని వికారాబాద్ జిల్లా గంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజూగౌడ్ పేర్కొన్నారు. మంగళవారం తాండూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులతో కలసి ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రసంగంతో గులాబీ నేతల్లో ఆత్మస్థైర్యం నిండిందన్నారు. తెలంగాణ మళిదశ ఉద్యమం రోజులు గుర్తుకు వచ్చాయ న్నారు. పాతికేళ్ల పండుగను విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. తాండూరు నియోజకవర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే పంజుగుల రోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో 6 వేల నుంచి 8 వేల మంది సభకు వెళ్లినట్లు తెలిపారు. ఈ సభలో జన సంద్రంను చూసి ఓర్వలేని కాంగ్రెస్ నాయకులు నోటికి వచ్చినట్లు మాట్లాడడం విడ్డూరమన్నారు. కాంగ్రెస్ మంత్రులు సభపై విమర్శలు చేయడం తగదన్నారు. కండ్లు లేని కబోదుల్లా ప్రవర్తించడం ఏమిటని ప్రశ్నించారు. సభకు వచ్చే వాహనాలను పోలీసులు అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా సభలో ఎంతమంది ఉన్నారో రోడ్లపై అంతకంటే ఎక్కువ జనాలు ఉన్నారని తెలిపారు. ఇది కేవలం కేసీఆర్‌పై అభిమానం...కాంగ్రెస్‌పై వ్యతిరేకతనే అని గుర్తు చేశారు. ఒక కోటి మంది ఆన్‌లైన్‌లో బీఆర్ఎస్ సభను వీక్షించడం జరిగిందని తెలిపారు. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని గుర్తు చేశారు. ముఖ్యంగా రైతులు మళ్లీ కేసీఆరే సీఎం కావాలని కోరుటుంటున్నారని తెలిపారు. తెలంగాణలో రానున్నది మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేసేవారికే మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఇక ఎన్నికలు ఏవైనా గెలుపు బీఆర్ఎస్‌దేనని పేర్కొన్నారు. అందుకు తగ్గట్లు గులాబీ శ్రేణులు అందరితో మమేకమై ఉండాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ తాండూరు మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, పెద్దేముల్ మండల అధ్యక్షుడు కోహిర్ శ్రీనివాస్, యాలాల మండల అధ్యక్షుడు రవిందర్ రెడ్డి, బషీరాబాద్ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి, తాండూరు పట్టణ కార్యదర్శి అబ్దుల్ సలీం ఉన్నారు.

పూలే, అంబేద్కర్ సభను విజయవంతం చేయండి

సమావేశంలో మాట్లాడుతున్న మల్కయ్య

తాండూరు, ఏప్రిల్ 29: భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని, అణిచివేత ఆధిపత్యంపై ఐక్య పోరాటాలకు సిద్ధంకావాలని బుధవారం తాండూరులో పూలే, అంబేద్కర్ జన జాతర సభను ఏర్పాటు చేసినట్లు కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య సీఐటీయూ జిల్లా ఉపాధ్యాక్షుడు శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం తాండూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ పూలే, అంబేద్కర్ సభను విజయవంతం చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెనుకబడిన కులాలకు ప్రత్యేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టాలన్నారు. అంటరానితనాన్ని పూర్తిగా నిర్మూలించాలన్నారు. జ్యోతిబా పూలే, అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు అమలు చేయాలని కోరారు.

మహిళా సమాఖ్య నూతన కార్యవర్గం ఎన్నిక

బొంరాస్‌పేట్, ఏప్రిల్ 29: రైతువేదిక భవనంలో మండల మహిళా సమాఖ్య 24వ వార్షిక మహాసభ నిర్వహించి ఓటింగ్ ప్రక్రియ ద్వారా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలుగా జీ కవిత ఏర్పుమళ్ళ, కార్యదర్శిగా ఎం సునీత తెట్టేకుంట తాండ, కోశాధికారిగా కె సనీత చిల్‌ముల్‌మైలారం 3సంవత్సరాల కాలపరిమితితో ఎన్నిక కావడం జరిగింది. కార్యక్రమంలో అధికారులు,నాయకులు,మహిళలు పాల్గొన్నారు.

బ్రేకర్ ఉన్నా ఉపయోగం లేదు

విద్యుత్ సమస్యతో సతమతమౌతున్న రైతులు



బస్వాపూర్ విద్యుత్ సబ్ స్టేషన్

బంట్వారం, ఏప్రిల్ 29: దేవుడు వరమిచ్చినా, పూజారి కరుణించలేదన్న చందంగా తొరుమామిడి, బస్వపూర్ రైతుల పరిస్థితి మారింది. మండల పరిధిలోని బస్వాపూర్ వద్ద ఉన్న సబ్ స్టేషన్ పరిధిలో తొరుమామిడి, బస్వాపూర్ గ్రామాలలో సుమారు వందల సంఖ్యలో మోటారు పంపు సెట్లు ఉంటాయి. ఈ సబ్ స్టేషన్ పరిధిలో నిత్యం ఓవర్ లోడ్ సమస్యలు తలెత్తి, మాటి మాటికి బోర్లు కాలిపోతుంటాయి. ఇందుకు ప్రధానంగా సబ్‌స్టేషన్‌లో బ్రేకర్ ఒకటే ఉండడంతో రెండు గ్రామాల రైతులకు సక్రమంగా కరెంటు సరఫరా చేయలేకపోతున్నారంటున్నారు. రెండు గ్రామాలు సరఫరా చేస్తే ఓవర్ లోడ్ అయి సమస్యలు తలేత్తుతున్నాయి. దీంతో రైతులంతా గత యేడాది స్థానిక శాసన సభ్యుడు, స్పీకర్ ప్రసాద్‌కుమార్‌కు మొర పెట్టు కోవడంతో నూతనంగా మరొక బ్రేకర్ మంజురు చేశారు. గత ఆరు నెలల క్రితం కొత్త బ్రేకర్ సైతం సబ్ స్టేషన్‌లో బిగించారు. అయినప్పటికీ దీనిని వాడుకలోకి తేవడం లేదు. దీంతో సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు మారింది. ఓవర్ లోడ్ సమస్య మాత్రం తీరడం లేదని, దీంతో తమ మోటార్లు కాలిపోవడం, ట్రిప్పవడం లాంటి సమస్యలు పదేపదే జరు గుతున్నాయని బస్వాపూర్ రైతు మోహన్‌రెడ్డి పేర్కొంటున్నారు. కొత్త బ్రేకర్‌ను ఇప్పటికైనా ఉపయోగంలోకి తెచ్చి తమ సమస్య పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

విద్యార్థుల సమస్యలు గాలికి..

అందాల పోటీలకు నిధులు

బండ్లగూడ, ఏప్రిల్ 29. ప్రభుత్వం విద్యార్థులకు అందించాల్సిన స్కాలర్షిప్లను వెంటనే మంజూరు చేసి వారి సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు వేముల రామకృష్ణ పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా నిరసన తెలిపేందుకు పిలుపునివ్వడంతో ఆయనను రాజేంద్రనగర్ పోలీసులు ఉదయం అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందాల పోటీలకు మూసీ సుందరీకరణకు కాంట్రాక్టర్లకు నిధులు కేటాయిస్తూ ప్రభుత్వం ముందుకు వస్తుంది, కానీ రాష్ట్రంలోని 14 లక్షలా75 వేల మంది విద్యార్థుల సమస్యలను గాలికి వదిలేస్తుంది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో స్కాలర్షిప్లను చెల్లంచకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడానికి నిరాకరిస్తున్నారన్నారు. దీంతో విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం అవుతున్నారని, తద్వారా ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పెండింగ్లో ఉన్న ఫీజుల బకాలు చెల్లించాలని వేముల రామకృష్ణ డిమాండ్ చేశారు.

మూసాపేట, ఏప్రిల్ 29: కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం సాయంత్రం ఓ ఆటో ట్రాలీ బీభత్సం సృష్టించింది. ఆటో ట్రాలీ కేపీహెచ్‌బీ నుంచి కూకట్‌పల్లికి వెళ్తుంది. మార్గమధ్యలో పుల్లారెడ్డి స్వీట్స్ వద్ద అదుపుతప్పి రోడ్డుపై వెళ్తున్న రెండు కార్లను, రెండు ద్విచక్ర వాహనాలను ఢీకొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు వాహన దారులకు స్వల్ప గాయాలయ్యాయి.

లీకేజీలతో తాగునీరు వృథా..

దోమ, ఏప్రిల్ 29: మండల పరిధిలోని అయినాపూర్ గ్రామంలోని ఈరమ్మగడ్డ కాలనీ నాలుగవ వార్డులో ఉన్న మినీ వాటర్ ట్యాకుకు బోరు ద్వారా నీటిని తరలించే ప్రధాన పైప్ లైన్‌తో పాటుగా సబ్‌లైన్ సైతం కొన్ని నెలలుగా లీకేజీ అయి తాగు నీరు వృథాగా పోతుంది. అధికారులకు ఎన్ని సార్లు విన్నవించినా పట్టనట్లు వ్యవహరిస్తున్నారని కాలనీ వాసులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.అక్కడే రోడ్డుకు కింది భాగంలో ఉన్న గేట్‌వాల్వ్ దగ్గర నీరు లీకవుతున్నా పట్టనట్లు వ్యవహరిస్తున్నారని కాలనీ వాసులు అంటున్నారు

ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు
గత 37 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తినే దైవంగా భావించే మిమ్మల్ని చూసి గర్వపడుతున్నాం. కొన్ని సంవత్సరాలు మీతోపాటు కలిసి పనిచేసే అదృష్టం మాకు కలిగినందుకు స్నేహితురాళ్లుగా చాలా సంతోషిస్తున్నాం.
మూడు దశాబ్దాలకు పైగా వృత్తితోపాటు స్నేహానికి సమాన ప్రాధాన్యత నిచ్చే మీరు గొప్ప స్నేహశీలి.
నేడు (30-04-2025) జి.ప.ఉ.పా. దేవనూరు నుండి GHMగా ఉద్యోగ విరమణ పొందుతున్న మా స్నేహితురాలు మాధురి మరియాదాసు గారికి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలుపుతూ మీరు ఎల్లప్పుడూ ఆయురారోగ